

# ప్రపంచ రంగస్థల దినోత్సవ సందేశం 2017

**-- ఇసాబెల్ హుపర్ట్, ఫ్రాన్స్**

ఈ విధంగా, మనం ఇంకో సారి ఇక్కడ ఉన్నాం. ప్రపంచ రంగస్థల దినోత్సవం జరుపుకోవటానికి మన తోలి సమావేశం అయిన 55 ఏళ్ల తరువాత , మళ్ళీ వసంత ఋతువులో కలిసాము. కేవలం ఒక్క రోజు, 24 గంటలు, ప్రపంచం అంతా రంగస్థల సంబరాలు జరుపుకోవటానికి అంకితం చేసాము. అంతేకాక, ఇక్కడ అంతర్జాతీయ నాటక బృందాలను ఆకర్షిస్తూ, నాటక కళను గౌరవించటానికి, ప్రపంచం లో ని గొప్ప నగరమైన పారిస్ లో ఉన్నాం.

పారిస్ ఒక ప్రపంచ నగరం. భూగోళం మొత్తంగా ఉన్న నాటక సంప్రదాయాలను ఒక్క రోజు వేడుకలోనే ఇమడ్చ గల సామర్థ్యం దీనికి ఉంది; నాహ, బాన్రాకు నాటకంను ఆస్వాదిస్తూ ఇక్కడ ఫ్రాన్స్ రాజధాని నుండి మనంతట మనం జపాన్ చేరుకోగలం, పెకింగ్ ఓపెరా, కథాకళి అంత వైవిధ్యంగా ఉండే ఆలోచనలు, భావాలు దారి చూపిస్తాయి; ఎస్కైలస్ మరియు ఇబ్సెన్, సోఫోకలేస్ మరియు స్ట్రిన్డ్బర్గ్ లలో లీనమై ఉండగా , నాటకం మనల్ని గ్రీసు మరియు స్కాండినేవియా మధ్య ఊగిసలాడేటట్లు చేస్తుంది; సారకనే మరియు ప్రినడెల్లో లో మనం అరుస్తుండగా బ్రిటన్ నుంచి ఇటలీకి సునాయాసంగా చేరగలం. ఈ ఇరవై నాలుగు గంటల్లో మనం ఫ్రాన్స్ నుండి రష్యా, రాసినే మోలిఎరే నుండి చేకోవ్ కు చేరుతాం; కాలిఫోర్నియా లోని ఆవరణలో ఉన్న యువ విద్యార్థికి నాటకంలో కొత్త ఆవిష్కరణలు చూపి, ఖ్యాతి సంపాదించే దిశగా వారికి సహాయపడేందుకు మనం అట్లాంటిక్ కూడా దాటగలం.

వాస్తవానికి, నాటకంకు ఎంత ఎదిగే శక్తీ ఉందంటే, అది స్థలం-కాలంను ప్రశ్నిస్తుంది.దీని సమకాలిన కళలు ముందు శతాబ్దాల యొక్క విజయాల నుంచి నేర్చుకుంటాయి ఇంకా, చాల పురాతన ప్రదర్సనలు కూడా ప్రదర్శించిన ప్రతి సారి ఆదునికంగా బలంగా అనిపిస్తాయి. నాటకం ఎప్పుడు మూలలనుంచే పునర్జన్మిస్తుంది పాత అలవాట్లను వదిలేస్తూ, కొత్త రూపాలను సంతరించుకొంటుంది. ఆ విధంగా అది సజీవంగా ఉంటుంది.

అయినా, ప్రపంచ రంగస్థల దినోత్సవం అంటే ఖచ్చితంగా ,అందరిని ఒక చోట సమూహంగా చేర్చే సాధారణమైన రోజు కాదు. ఇది ప్రపంచ ప్రమాణాల యొక్క ఘనత ద్వారా స్థలం-సమయ నిర్ణయమునకు అవకాసం ఇస్తుంది. దీని భావాన్ని నేను వివరించాలంటే, ఎంతో సమయస్ఫూర్తి, విచక్షణతో ఫ్రెంచ్ నాటక రచయిత, జీన్ తర్ద్యు మాటలను చెప్పనివ్వండి: స్థలం గురించి మాట్లాడుతూ , తర్ద్యు చెప్తారు, “ఒకరి నుంచి ఇంకొకరికి చేరటానికి సుదిర్ఘమైన మార్గము ఏది?”... అని అడగటము సముచితము అని అంటారు. సమయము గురించి చెప్తూ, “ ఒక సెకండ్ లో పడవ వంతులో, “శాశ్వతం” అనే మాటను చెప్పటానికి అయ్యే సమయమును” కొలవటం.... స్థలం-సమయం గురించి మాత్రం అయన చెప్పారు “మీరు పాడుకొనే ముందు, మీ మనసుని రెండు విషయాల మీద కేంద్రీకరించి, ఇంకా, కలలో ఒక దాని నుండి ఇంకోక దానికి చేరటానికి అయ్యే సమయమును లేక్కవేయాలి”. ‘కలో’ అనే పదం

నన్ను ఎప్పుడు ఆలోచింపచేస్తుంది. ఒకవేళ, బాబ్ విల్సస్ మరియు టార్డ్యు కలిసరేమో అనిపిస్తుంది. విన్నీ పాత్రను, తనదైన శైలిలో రూపొందించిన శామ్యూల్ బెకెట్ ప్రపంచ రంగస్థల కాలానుగుణ ప్రత్యేకతను చెప్తూ, "ఆహా ఎంత అద్భుతమైన రోజు అయ్యి ఉండాలి." ఈ సందేశం గురించి చెప్తుండగా, నన్ను రాయమన్నందుకు నేను గౌరవంగా భావించాను, ఈ మొత్తం సన్నివేశాల ఊహలను గుర్తుచేసుకున్నాను. అందువలన, నేను ఈ యునెస్కో ఆవరణలోనికి ఒంటరిగా రాలేదు; నేను ఆడిన అన్ని పాత్రలులు నాతో ఇక్కడ ఉన్నాయి, యవనిక దించగానే నిష్క్రమించాయి అనుకున్న పాత్రలు, నాలో నిగుధంగా ఉన్న ప్రతిభను తీర్చి దిద్దాయి. ఇప్పుడు రానున్ను పాత్రలకు నేను సహకరిస్తానా లేక పతనం చేస్తానో వేచి చూస్తున్నాను; ..... నేను మీ ముందు నిల్చున్న ఈ రోజు ,ఫెడ్ర, అరమింటే,ఓర్లాండో,హేద్దగాబ్లేర్, మెడియ, మెర్టుయిల్,బ్లాన్చే డుబోయిస్ లాంటి పాత్రలన్ని, ఒక ప్రేక్షకురాలిగా నేను ప్రేమించాను, ప్రసంసించాను. ఇంకా అది అలాగే ఉంది, కాబట్టి, నేను ప్రపంచానికి చెందుతాను. నేనుగ్రీక్,ఆఫ్రికా,సిరియా,వేనేతియా,రష్యా,బ్రెజిల్,పర్షియా,రోమ్,జపాన్,న్యూయార్క్, మార్షిల,ఫైలిపినే,అర్జెంతిన,నార్వే,కొరియా,జర్మనీ,ఆస్ట్రియా,ఇంగ్లీష్-స్వయంగా నాలో ఉన్న సమిష్టి లక్షణాల ఉన్న కారణంగా నేను పపంచానికి నిజమైన పౌరురలిని. ఇక్కడివరకు, రంగస్థలం మీద మనము నిజమైన ప్రపంచీకరణను గమనిస్తాము.

1964 లో ప్రపంచ రంగస్థల దినోత్సవం రోజు, లారెన్స్ ఒలివిఎర్ ఏమని ప్రకటించారంటే, శతాబ్దం కంటే ఎక్కువ పోరాటం తరువాత, ఏదైతే జాతీయ రంగస్థలం యునైటెడ్ కింగ్ డం లో రూపొందించారో, దానిని అయన వెంటనే ఒక అంతర్జాతీయ నాటకంగా రూపాంతరం చేయాలని కోరుకున్నారు, కనీసం దాని విషయంలోనైన. షేక్స్పియర్ ప్రపంచానికి చెందుతుందని ఆయనకి బాగా తెలుసు.

ఈ సందేశం రాయటానికి పరిశోధన చేస్తుండగా, 1962 నాటి ప్రపంచ రంగస్థల దినోత్సవ సందేశం రాయమని జీన్ కాక్టు కి అప్పచెప్పారని తెలుసుకుని ఆనందించాను, అయన రాసిన "Around the world again in 80 days" పుస్తక రచనతో ప్రఖ్యాతి గాంచిన కారణంగా అయన అనుకూలమైన వ్యక్తి. దీనితో ప్రపంచం అంతటా నేను వేరే విధంగా తిరిగానని తెలుసుకున్నాను. నేను ఇది 80 ప్రదర్సనలు , 80 సినిమా లలో చేసాను. నేను ఇందులో సినిమాలను చేరుస్తున్నాను ఎందుకంటే, నేను నాటకంలో , సినిమాలో నటించడం మధ్య వ్యత్యాసం చూడను, అనేది నేను చెప్పిన ప్రతి సారి నన్ను కూడా ఆశ్చర్యపరుస్తుంది కానీ ఇది యదార్ధం.అది అలాగే ఉంది. నేను రెండిటి మధ్య వ్యత్యాసం చూడను.

ఇక్కడ మాట్లాడుతున్న నేను నేను కాదు. నేను నటిని కాదు. నాటకాన్ని బతుకు తెరువుగా అనుకొనే ఏంతో మంది లో నేను కేవలం ఒకదానిని. దీనికి కృతజ్ఞత తెలపటం నా బాధ్యత-, రంగస్థలాన్ని మనం బ్రతికించటం లేదు, ఇంకో విధంగా, రంగస్థలం వలన మనము బ్రతుకుతున్నాము.రంగస్థలం చాల శక్తి కలది. ఇది పోటీలు, అడ్డంకులు,పేదరికాన్ని అన్నింటిని తట్టుకుని నిలబడేటట్లు చేస్తుంది.

"రంగస్థలం అనేది ఒక అనిశ్చిత కాలం నుండి అందరికి కనిపించే దృశ్యం" అని అంటే సరిపోతుంది- దానికి కావలసిందల్లా ఒక నటి లేక నటుడు.వాళ్ళు ఏమి చెయ్యాలనుకుంటున్నారు?వాళ్ళు ఏమి చెప్పలనుకుస్తున్నారు?

వాళ్ళు మాట్లాడతారా? జనం వేచిచూస్తారు, రంగాస్థలానికి తెలుసు, ప్రజలు లేకపోతే నాటకం లేదు అని – ఇది ఎప్పటికి మరిచిపోవద్దు.ఒక్క వ్యక్తీ అయినా ప్రేక్షకులే.కానీ, మరీ ఎక్కువ కుర్చీలు ఖాళీగా ఉండకుండా ఉండాలని ఆశిద్దాం.లోనేస్కో నిర్మాణం లోని నిర్మాణాలు ఎప్పుడు నిండుగా ఉంటాయి, అయన నాటకాల్లో చివర ఈ కళాత్మక భావాన్ని స్పష్టంగా , అందంగా వ్యక్తపరుస్తారు. ఇంకా, ముసలావిడ చెప్తుంది," అవును,అవును, కీర్తితో చనిపోవాలి. చరిత్రలో నిలిచిపోయేలా చనిపోదాము. కనీసం, మనకి తగ్గట్టు చేయగల్గుతము.

ప్రపంచ రంగాస్థల దినోత్సవం ఇప్పటికి 55 ఏళ్లుగా జరుగుతున్నది.ఈ 55 ఏళ్లలో సందేశాన్ని అందించటానికి ఆహ్వానించబడిన 8 వ మహిళను- మీరు దీనిని 'సందేశం' అని పిలిస్తే, అదే. నా ముందువారు (అయ్యో! పురుష వర్గం అని దానంతట అదే ఎలా చేర్చబడుతుందో!) రంగస్థలం యొక్క ఊహ, స్వేచ్ఛ,మరియు వాస్తవికత గురించి మాట్లాడి, అందం, బహుళ సంస్కృతి మన కళ్ళకి చూపించి, ఖండించలేని లేని ప్రశ్నలు సంధించారు. 2013 లో డారియోఫో అన్నారు "ఈ క్లిష్ట పరిస్థితికి ఒకే ఒక్క పరిష్కారం మనకి ఉన్న ప్రతికూలలతను ఎదుర్కోగాలమనే నమ్మకం లో ఉంది, ముఖ్యంగా యువ జనాభా ఎవరైతే నాటక కళను నేర్చుకోవలనుకుంటున్నారో: అలా కొత్త నటుల వలసలు ఆవిర్భవిస్తాయి, వీరు ఈ పరిస్థితి నుంచి లభించే ఊహించని ప్రయోజనాలు తప్పకుండా ఒక కొత్త ప్రాతినిధ్యం నుంచి తెలుసుకుంటారు. ఊహించని ప్రయోజనాలు- ఏ రాజకీయ ప్రసంగంలో ఉపయోగించబడే ఒక మంచి సూత్రంల అనిపిస్తోంది,

నేను పారిస్ లో ఉన్నాను కనుక, అధ్యక్ష ఎన్నికకి కొద్ది కలం ముందు, ఎవరైతే మనల్ని పాలించాలని ఆశిస్తారో, వారు నాటకం వలన వచ్చే 'అనూహ్య ప్రయోజనాలు 'గురించి తెలుసుకోవాలని నేను సూచిస్తున్నాను.కాని, 'ప్రతికూల శోధన' ఉండకూడదు అని కూడా నేను చెప్పాలనుకుంటున్నాను.

నాకు మాత్రం నాటకం అంటే ఇంకోవిధంగా అనిపిస్తుంది, అదే సంభాషణ, ఇంకా, ద్వేషం లేకుండా ఉండడం. 'మనుష్యల మధ్య స్నేహం'- ఇప్పుడు ఇది అంటే ఏమిటో నాకు అంతగా తెలియదు, కానీ నేను సమాజాన్ని, నటులు, ప్రేక్షకులు మధ్య ఉండే స్నేహాన్ని, అందరిని – అనువాదకులు, అధ్యాపకులు, వస్త్ర తయారీదారులు, రంగస్థల నటులు,విద్యావేత్తలు, వృత్తి సాధకులు, ప్రేక్షకులు – ఒక చోటికి చేర్చి, చిరకాలం కలిసి ఉండేటట్లు చిరకాల కలయిక. నాటకం మనల్ని రక్షిస్తుంది; నీడనిస్తుంది.. మనం నాటకంను ఎంత ప్రేమిస్తే...మనల్ని అది అంత ప్రేమిస్తుంది...

నాకు ఒక పాత రంగస్థల దర్శకుడు గుర్తొస్తున్నారు, నేను ఆయనతో పని చేసాను, రంగస్థలం మీద యవనిక తెరిచే ముందు అయన , గంభీర స్వరంతో గట్టిగ అరిచేవారు, " నాటకానికి దారినివ్వండి", ఇవే ఈ నాటి నా ముగింపు మాటలు.

******************

-డా.పి.వి.రాధిక.

ఆంగ్ల అనువాదం: మలోరి దోమేచిస్, టామ్ జాన్సస్.

తెలుగు అనువాదం: డా.పి.వి.రాధిక చరవాణి: 9849449735.